

భక్తుల గోవిందనామస్మరణల మధ్య గోవిందరాజస్వామి ఆండాళ్‌అమ్మవారి అలంకరణలో తెప్పలపై శ్రీకృష్ణస్వామిగా విహరిస్తున్న దృశ్యం

తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త

## ఓదార్చుతూ.. భరోసా కల్పిస్తూ !!

**బాధిత కుటుంబాలకు అండగా ఉంటాం - నారా భువనేశ్వరి**

**మృతుల కుటుంబాలకు పరామర్శ..6 లక్షల చెక్కుల పంపిణీ !!**



గుడుపల్లెలో అన్న క్యాంటీన్ ప్రారంభిస్తున్న భువనేశ్వరి, ప్రజలకు అభివాదం చేస్తున్న భువనేశ్వరి

కుప్పం/గుడుపల్లె, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

తెదేపా అధినేత చంద్రబాబునాయుడు అక్రమ అరెస్టును తట్టుకోలేక మృతి చెందిన వారి కుటుంబాలకు అండగా ఉంటామని మాజీ సిఎం చంద్రబాబునాయుడు సతీమణి, ఎన్టీఆర్ ట్రస్ట్ మేనేజింగ్ ట్రస్టీ నారా భువనేశ్వరి పేర్కొన్నారు. మంగళవారం నిజం గెలవాలి కార్యక్రమంలో భాగంగా ఆమె గుడుపల్లె మండలం కొడతనపల్లి, యామనూరులో మృతి చెందిన పార్టీ కార్యకర్తలు వెంకటేష్, శ్రీనివాసులు కుటుంబాలను పరామర్శించారు. ప్రతిపక్ష నేత చంద్రబాబు నాయుడు అరెస్ట్ తట్టుకోలేక గతేడాది సెప్టెంబర్ 10వతేది వెంకటేష్ గుండెపోటుతో మృతి చెందగా అదే నెల 24వతేది యామనూరులో శ్రీనివాసులు గుండెపోటుతో మృతి చెందారు. ఈసందర్భంగా నారా భువనేశ్వరి వెంకటేష్, శ్రీనివాసులు నివాసాలకు వెళ్లి వారిని ఓదార్చారు. వారికి అండగా ఉంటామని భరోసా కల్పించారు. పిల్లల చదువుల బాధ్యతలు తాను చూసుకుంటానని హామీ ఇచ్చారు. మృతుల కుటుంబాల స్థితిగతులు అడిగి తెలుసుకున్నారు. ఎవరూ అధైర్య పడొద్దని తాము అండగా ఉంటామని పేర్కొన్నారు. ఈసందర్భంగా వారి కుటుంబ సభ్యులతో మాట్లాడారు. ఒక్కో కుటుంబానికి 3లక్షల వంతున ఆరు లక్షల చెక్కులను ఆమె బాధిత కుటుంబాలకు అందించారు. పిల్లలకు చాక్లెట్లు పంచారు. తమ కుటుంబ సభ్యురాలిగా నారా భువనేశ్వరి తమ ఇళ్లకు వచ్చి తమకు అండగా నిలుస్తామని కొండంత ధైర్యం ఇవ్వడం పట్ల బాధిత కుటుంబాలు నారా భువనేశ్వరికి కృతజ్ఞతలు తెలిపారు. కాగా గుడుపల్లె మండలంలో నారా భువనేశ్వరికి మహిళా లోకం నీరాజనం పలికారు. అడుగడుగునా హారతులు పట్టి మేళతాళాల మధ్య ఘనస్వాగతం పలికారు. నారా భువనేశ్వరి సైతం ప్రజలతో మమేకమయ్యారు. నారా భువనేశ్వరితో సెల్ఫీలు దిగేందుకు యువతులు పోటీపడ్డారు. అంతకుముందు గుడుపల్లెలో అన్న క్యాంటీన్ ప్రారంభించారు. అనంతరం మండలంలోని మల్లప్ప కొండ ఆలయాన్ని నారా భువనేశ్వరి దర్శించుకున్నారు. మంగళవారం రాత్రి కుప్పం బాబునగర్‌లో ఉన్న హెబ్రోన్ చర్చిలో జరిగిన ప్రత్యేక ప్రార్థనల్లో పాల్గొన్నారు. అనంతరం చంద్రబాబు వ్యక్తిగత కార్యదర్శి మనోహర్ నివాసగృహానికి వెళ్లి ఆయన ఆరోగ్య పరిస్థితులను అడిగి తెలుసుకున్నారు. కార్యక్రమాల్లో ఎమ్మెల్సీ, సమన్వయ కమిటీ ఛైర్మన్ డా॥ కంచర్ల శ్రీకాంత్, ఇన్‌చార్జ్ పిఎస్ మునిరత్నం, కన్వీనర్ ఆర్. చంద్రశేఖర్, రాష్ట్ర నేతలు డా॥ బిఆర్ సురేష్‌బాబు, గోపీనాథ్, మండల టిడిపి అధ్యక్షుడు బాబునాయుడు, బేటప్పనాయుడు, హేమాంబరగౌడు, స్థానిక నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

**అధికారపార్టీ నేతల్లోనూ**

# వీడని టిక్కెట్ ఫీవర్!

ప్రభాతవార్త-తిరుపతి:

సార్వత్రిక ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో ప్రతిపక్షనేత, టిడిపి అధినేత చంద్రబాబునాయుడు సొంత జిల్లాలో అధికార పార్టీలో ఎవరికి ఎమ్మెల్యే టిక్కెట్లు ఖరారవుతాయో? పోటీచేసే అవకాశం ఎవరికీ దక్కుతుందోననే ఫీవర్ పట్టుకుంది. ఇప్పటికే వైసిపి అధిష్టానం ఆరువిడతలుగా విడుదల చేసిన జాబితాలో పలుమార్లు అటూఇటూ మార్పులుచేర్పులు చేసి కొందరికి సిట్టింగ్‌లకు మాత్రమే ఎన్నికల్లో మళ్ళీ పోటీ చేసే అవకాశం కల్పించింది. మరికొందరు సిట్టింగ్‌లకు ఇంకా టిక్కెట్లు ఖరారుచేయలేదు. దీంతో తాజాగా విడుదల కానున్న ఏడవ విడత జాబితాపై అందరి ఆశలు ఉన్నాయి. ఈ జాబితాలో ఎవరికి నిరాశ కలిగిస్తారనేది సిట్టింగ్‌లు ఊహించలేకపోతున్నారు. ఇప్పటికే ఖరారైన అభ్యర్థులను కూడా నియోజకవర్గా పార్టీ ఇన్‌ఛార్జిల పేరుతో జాబితా విడుదల చేసిన విషయం విదితమే. తిరుపతి, చంద్రగిరి నియోజకవర్గాల నుండి మాత్రం ప్రస్తుత సిట్టింగ్ ఎమ్మెల్యేలుగా ఉన్న టిటిడిఛైర్మన్ భూమన కరుణాకర్‌రెడ్డి, ప్రభుత్వ విప్ డాక్టర్ చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డిల కుటుంబంలో వారి వారసులుగా యువనేతలు భూమన అభినయ్‌రెడ్డి, చెవిరెడ్డి మోహిత్‌రెడ్డిల పేర్లు ఖరారయ్యాయి. గత ఏడాది కాలంనుండే జిల్లాలో వీరికి ఎన్నికల్లో ఎమ్మెల్యే టిక్కెట్లు అంటూ ప్రచారం కూడా మొదలుపెట్టేశారు. అదే కోవలో ఇద్దరు యువనేతలు కూడా జోరుగా పార్టీ కార్యకర్తలు, నేతలతో కలిసి ప్రతిరోజూ ప్రజా సమస్యలు తెలుసుకునేందుకు నిత్యం ప్రజల



మధ్యలోనే తిరుగుతున్నారు. ఇక జిల్లాలో ముగ్గురు మంత్రులు బాధ్యత వహిస్తున్న పుంగనూరు పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి అనుభవం ఉన్న, సీనియర్‌నేత కూడా కావడంతో ఆయన అభ్యర్థిత్వం ఖరారనే చెప్పుకోవచ్చు. ఉపముఖ్యమంత్రి, జిడినెల్లూరు ఎమ్మెల్యే కె.నారాయణస్వామిని చిత్తూరు పార్లమెంట్‌కు , చిత్తూరు ఎంపి రెడ్డప్పను జిడి నెల్లూరుకు ఇన్‌ఛార్జిలుగా నియమించిన వైసిపి అధిష్టానం చివరి నిమిషంలో మళ్ళీ మార్పుచేసింది. అయితే అక్కడ కూడా సిట్టింగ్ ఎమ్మెల్యే నారాయణస్వామికి సొంత పార్టీలోనే వ్యతిరేతక మొదలైంది. ఏకంగా ముఖ్యమంత్రి జగన్‌ను కలిసి కొందరు ఆయనకు టిక్కెట్ ఇవ్వవద్దని కూడా తమ వాదన వినిపించారు. నగరి నియోజకవర్గంలో సిట్టింగ్ ఎమ్మెల్యే, ప్రస్తుతం మంత్రిగా ఉన్న ఆర్‌కె రోజా టిక్కెట్‌పై ఇప్పటికీ అధిష్టానం ఎటూ తేల్చలేదు. ఆమెకు ఈ సారి టిక్కెట్ ఇవ్వవద్దంటూ ఆమె వ్యతిరేక వర్గాలు ఇప్పటికే సిఎంవరకు వెళ్లారు. తమ వాదన బలంగా వినిపించారు. మరీ ఏడవ విడత జాబితాలో ఆమె పరిస్థితి ఏంటనేది తేలిపోనుంది. సత్యవేడులో ఇప్పటికే అక్కడ సిట్టింగ్ ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను వైసిపి అధిష్టానం పక్కనపెట్టేసింది. జిడినెల్లూరునుండి రాజేష్‌కు అవకాశం ఇచ్చింది. మరీ ఆయన ఎంతవరకు స్థానిక కార్యకర్తలు, ప్రజలతో కలసి పనిచేయగలరనేది వైసిపిలోనే అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఇక సూళ్ళూరుపేట, వెంకటగిరి, గూడూరు, పూతలపట్టు, చిత్తూరు, పలమనేరు, పీలేరు నియోజకవర్గాల్లోనూ ఎన్నికల్లో పోటీచేసే అభ్యర్థులు ఎవరనేది పూర్తిస్థాయిలో ఖరారుచేయలేదనేది ఆ పార్టీ వర్గాల్లో గుప్పుమంటున్న విషయం. ఇప్పటికే స్వయంగా ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి పలు దఫాలుగా నేతలతో, సిట్టింగ్ ఎమ్మెల్యేలతో సమావేశమై టిక్కెట్ల విషయంపై మనసులో మాట వెల్లడించిన విషయం తెలిసిందే. మరీ ఎన్నికలకు సమయం దగ్గరపడుతున్న నేపథ్యంలో జరిగే ఎన్నికల్లో పోటీకి సై అనేది ఎవరనేది మరికొద్దిరోజులు ఆగకతప్పదనే చర్చ జిల్లావాసుల్లో మొదలైంది. సర్వేల ఆధారంగానేగాక పార్టీకి క్షేత్రస్థాయిలో ఉన్న బలాన్ని బేరీజువేసుకుని సిట్టింగ్ ఎమ్మెల్యేల పనితీరు, వారి భవిష్యత్తుపై నివేదికలు సిద్ధంచేసుకున్నారనేది పార్టీలో చర్చ.

## విద్యార్థికి వజ్రాయుధం విద్యే

**డిప్యూటీ సిఎం నారాయణస్వామి**



ఏర్పేడు, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త;

పేదవాడి తలరాతను మార్చేది విద్యేనని వజ్రాయుధం లాంటిదని డిప్యూటీ సిఎం నారాయణస్వామి పేర్కొన్నారు. ఏర్పేడు సమీపంలోని నిర్మించిన తిరుపతి ఐఐటి, ఐసర్ నూతన క్యాంపస్‌ను మంగళవారం ప్రధాని నరేంద్రమోడీ దేశ రాజధాని నుంచి వర్చువల్‌గా నిర్వహించిన ఈకార్యక్రమాన్ని ఐఐటి డైరెక్టర్ సత్యనారాయణ ఆధ్వర్యంలో మంగళవారం తిరుపతి ఐఐటి ప్రాంగణంలో నిర్వహించిన సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడుతూ ఇక్కడ చదువుతున్న వారంతా మెరిట్ స్టూడెంట్లే, ఇక్కడి పరిస్థితులు చూస్తుంటే ఉన్నవాడి బిడ్డలకే ఇక్కడ అవకాశం ఉందనే విషయం అర్థమౌతోందని తెలుస్తుంది. అందుకే మఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి తపనపడుతూ ధనిక, పేద అనే తేడా ఉండకూడదనే ఆలోచనతో ప్రతి ఒక్కరి ఇంగ్లీస్ నేర్చుకోవాలని, ఇంగ్లీష్ మాట్లాడాలని ప్రభుత్వ స్కూళ్లలో సిబిఎస్ సిలబస్ విధానాన్ని తీసుకొచ్చారన్నారు. ఇంకా మరెన్నో ఇనిస్టూట్ తేవాలన్నదే జగన్మోహన్‌రెడ్డి ఆశయమని పేర్కొన్నారు. అందరూ కుల, మత, ధనిక, పేద అనే తేడా లేకుండా సమానత రావాలంటే ఒక విద్య ద్వారనే సాధ్యం అవుతుందని జగన్మోహన్‌రెడ్డి తలచి రాష్ట్రంలో విద్యావిదానానికి పెద్ద పీఠవేశారని, రాబోయే కాలంలో పేదవారి బిడ్డలు ఇటువంటి ఇనిస్టూట్‌లో చదువుకునే అవకాశం జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన విద్యావిదానం ద్వారా సాధ్యం అయ్యే అవకాశాలు రాబోతున్నాయని ఆయన పేర్కొన్నారు ఈ పేర్కొన్నారు. ఈకార్యక్రమంలో పలువురు అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# సిఎం జగన్ కుప్పం పర్యటన విజయవంతం చేయాలి



సిఎం బహిరంగ సభ ఏర్పాట్లు పరిశీలిస్తున్న మంత్రి పెద్దిరెడ్డి, కలెక్టర్

**సిఎం జగన్ కుప్పం పర్యటన**

శాంతిపురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

ఈనెల 26వతేది కుప్పం నియోజకవర్గంలోని శాంతిపురం మండలంలో సిఎం వైఎస్ జగన్మోహ న్‌రెడ్డి పర్యటన ఉంటుందని ముఖ్యమంత్రి పర్య టనను విజయవంతం చేయాలని రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కోరారు. మంగళవారం సిఎం పర్యటన సలహాదారు ఎమె ్మల్సీ తలశిల రఘురాం, జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్, జిల్లా ఎస్పీ జాషువా, ఎంపి రెడ్డెప్ప, జడ్పీఛైర్మన్ శ్రీనివా సులు, ఎమ్మెల్సీ భరత్, రెస్కోఛైర్మన్ సెంధిల్ కుమార్, మున్సి పల్ ఛైర్మన్ డా॥సుధీర్, ఎఎంసి ఛైర్మన్ విద్యాసాగర్‌లతో కలసి సిఎం పర్యటన ఏర్పాట్లను మంత్రి పరిశీలించారు. అనంతరం స్థాని క ఎస్ఎల్‌వి కళ్యాణ మండపంలో జరిగిన సమీక్షా సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులు బాధ్యతతో పనిచేసి ముఖ్యమంత్రి పర్యటన విజ యవంతం చేయాలన్నారు. కుప్పంకు కృష్ణాజలా లను హంద్రీ-నీవా కాలువల ద్వారా అందించేం దుకు ప్రభుత్వం కృషి చేస్తోందన్నారు. ముఖ్య మంత్రి చేతుల మీదుగా రామకుప్పం మండలం రాజుపేట వద్ద కానీ లేక శాంతిపురం మండలం గుండిశెట్టిపల్లి వద్ద కానీ పూజ చేయించి ప్రారంభిం చడం జరుగుతుందన్నారు. పరమసముద్రం చెరువు వరకు నీరు అందించేందుకు మరో 55 చెరువులకు నీరు అందేలా గేట్లు బిగించి తూములు ఏర్పాటుచేయడం జరిగిందన్నారు. జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి పర్యటనను అధికారులు సమిష్టిగా పనిచేసి విజయవంతం చేయాలన్నారు. అంతకుముందు గుండిశెట్టిపల్లి వద్ద బహిరంగ సభ, రాజుపేట వద్ద హంద్రీ-నీవా కాలువ, హెలిప్యాడ్, పార్కింగ్ స్థలాలను పరిశీలించారు. సమావేశంలో డిఆర్వో పుల్లయ్య, డ్వామా పిడి రాజశేఖర్, కార్పోరేషన్ ఛైర్మన్లు వనిత శ్రీను, కుమారరాజా, ఐసిడిఎస్ జోనల్ ఛైర్మన్ శైలజారెడ్డి, హెచ్ఎస్ఎస్ఎస్ ఎస్ఇ రాజగోపాల్, పిడిలు తులసి, పద్మనాభం, ఎస్ఇలు కృష్ణారెడ్డి, చంద్రశేఖర్‌రెడ్డి, ఉమామహేశ్వరరెడ్డి, జడ్పీ సిఇఒ ప్రభాకర్‌రెడ్డి, అధికారులు మురళీకృష్ణ, మధుసూధన్‌రెడ్డి, నిరంజన్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి పాల్గొన్నారు.

**జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో**

## మౌలిక సదుపాయాలు

**జిల్లా కలెక్టర్ డా. జి. లక్ష్మీ షా**

తిరుపతి కార్పొరేషన్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త



జిల్లాలోని అన్ని పోలింగ్ కేంద్రాలలో మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మిషా పేర్కొన్నారు. మంగళవారం సాయంత్రం స్థానిక జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశం హాల్ నందు క్లెయిమ్స్, అండ్ అబ్జెక్షన్స్, అనోమాలిస్, అలాట్మెంట్ ఆఫ్ కామన్ సింబల్స్ పై గుర్తింపు పొందిన అన్ని రాజకీయ పార్టీ నాయకులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని అన్ని నియోజకవర్గ పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో విద్యుత్, త్రాగునీరు, ఫర్నీచర్ మౌలిక సదుపాయాలు కల్పించడం జరిగిందని తెలిపారు. 2023 ఏప్రిల్ 15 నుండి 2024 జనవరి 22 నాటికి 6,7,8 పార్మ్స్ 14243 పెండింగ్ ఉన్నాయని తెలిపారు. అందులో ఫారం 6 కు సంబంధించి 6642, ఫారం 6ఏ 20, ఫారం 7లో 4648, ఫారం8లో 2933 పెండింగ్‌లో ఉన్న వాటిని వెంటనే పరిష్కారం చేయడం జరుగుతుందన్నారు. ఫారం 9,10,11కు సంబంధించి టెక్నికల్ సమస్య ఉందని తెలిపారు. పోలింగ్ కేంద్రాలలో పార్టీల తరపున మంచి ఏజెంట్లును నియమించుకొని వారికి సంబంధించి జాబితాను రెడీగా ఉంచుకోవాలని వారికి జిల్లా ఎన్నికల అధికారి నుండి గుర్తింపు కార్డులు మంజూరు చేయడం జరుగుతుందన్నారు. ఈ సమావేశంలో డిఆర్ఓ పెంచల్ కిషోర్, ఈఆర్ఓలు కోదండరామిరెడ్డి, చంద్రముని, అతిధి సింగ్, రాజకీయ పార్టీల నాయకులు తదితరులు పాల్గొన్నారు.

**కళ్యాణమస్తు.. షాదీతోఫాలో**

## 437జంటలకు 3.55కోట్ల లబ్ధి



చెక్కును అందిస్తున్న జిల్లా కలెక్టర్ సగిలి షన్మోహన్

శాంతిపురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీతోఫా పథకాల కింద జిల్లాలో 437 అర్హులైన జంటలకు 3.55కోట్ల మేర లబ్ధి కలిగినట్లు కలెక్టర్ సగిలి షన్మోహన్ పేర్కొన్నారు. మంగళవారం వైఎస్సార్ కళ్యాణమస్తు, షాదీతోఫా ఆర్థికసాయాన్ని సిఎం జగన్మోహన్‌రెడ్డి బటన్ నొక్కి ప్రారంభించారు. వీడియో కాన ఫ్రెన్స్‌లో కలెక్టర్ శాంతిపురంనుంచి హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ చిత్తూరు జిల్లాలో అక్టో బర్ - డిసెంబర్ 2023 త్రైమాసికానికి సంబంధించి ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, విభిన్న ప్రతిభావంతులు, భవన నిర్మాణ కూలీల కుటుంబాలకు చెందిన అర్హులైన 437మంది వధువుల తల్లుల ఖాతాలకు రూ 3.55కోట్లు జమ కాబడినట్లు తెలిపారు. ఎంపి రెడ్డెప్ప, ఎమ్మెల్సీ భరత్, జడ్పీఛైర్మన్ శ్రీనివాసులు, వన్నియకులక్షత్రియ కార్పోరేషన్‌ఛైర్మన్ వనిత శ్రీను, ఐసిడిఎస్ జోనల్ ఛైర్‌పర్సన్ శైలజారెడ్డి పాల్గొన్నారు.

**వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా**

## లబ్ధిదారులకు చెక్కు పంపిణీ



లబ్ధిదారులకు చెక్కు అందజేస్తున్న జిల్లా కలెక్టర్ లక్ష్మీ షా, ఎంపి గురుమూర్తి

తిరుపతి కార్పొరేషన్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

వైఎస్ఆర్ కళ్యాణమస్తు, వైఎస్ఆర్ షాదీ తోఫా కింద అక్టోబర్, డిసెంబర్ 2023 త్రైమాసికంలో వివాహం చేసుకున్న అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సహాయాన్ని మంగళవారం ఉదయం వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించి అర్హులైన లబ్ధిదారులకు ఆర్థిక సమాయాన్ని బటన్ నొక్కి నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లోకి సిఎం జగన్మోహన్ రెడ్డి జమ చేసారు. ఈ సందర్భంగా తిరుపతి కలెక్టరేట్‌లోని విసి హాల్ నుంచి ఈ కార్యక్రమంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ డాక్టర్ జి. లక్ష్మీ షా, తిరుపతి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ ఎం. గురుమూర్తి, తిరుపతి నగర పాలక సంస్థ మేయర్ డాక్టర్ శిరీష, ఎమ్మెల్సీ సిపాయి సుబ్రమణ్యం, డిఆర్‌డిఎ పిడి జ్యోతి, సాంఘిక సంక్షేమ, సాధికారత అధికారి చిన్నయ్య, వివాహం చేసుకున్న లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు.

## తవ్వుకో...దండుకో...!?

**నగరిలో రెచ్చిపోతున్న ఇసుక మాఫియా**

**పట్టించుకోని అధికారులు - పోలీసులకు సైతం మాఫియా హెచ్చరిక**



నగరి రూరల్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త:

నగరి రూరల్, అర్బన్ ప్రాంతాల్లో ప్రవహించే కుశస్థలి నదిలో ఇసుకాసు రులు అక్రమంగా ఇసుకను తోడేస్తూ పొరుగు రాష్ట్రాలకు తరలించి కోట్లల్లో దోచుకుంటున్నారు. రోజుకు 40 నుంచి 50 ట్రాక్టర్ల మేరకు ఒక్కో ట్రాక్టర్ దాదాపు15యూనిట్లమేరకు తరలిపోతున్నా, రెవెన్యూ, పోలీసు, స్పెషల్‌ఎన్ఫోర్స్మెంట్ అధికారులు ఏమీ పట్టనట్టు వున్నారు. ఈ అక్రమ వ్యాపారంతో ప్రభుత్వ ఖజానాకి గండి పడుతోంది. ఎవరైనా అధికారులు అడిగేతే వారి మీద దాడు లకు సైతం తెగబడుతున్నారు. కుశస్థలినది నగరి ప్రాంతంలో మారతం దాదా పు 7 నుంచి 9 కిలోమీటర్ల మేరకు ఆంధ్ర రాష్ట్ర పరిధిలో ప్రవహిస్తోంది అందులో దాదాపు 5 కిలో మీటర్ల మేరకు గత ప్రభుత్వంలోని అధికార పార్టీ నాయకులు, ప్రస్తుతప్రభుత్వంలో నాయకులు పూర్తిగా తోడేశారు. ప్రస్తుతం తెరణి బ్రిడ్జి వరకు మాత్రమే ఇసుక లభ్యత వుంది. అయితే ఇక్కడ ఎవరికీ ప్రభుత్వం రీచ్‌లుకుఅనుమతులు ఇవ్వలేదు. సత్రవాడ నుంచి ఏకాంబర కుప్పం వరకు దాదాపు పదిఅడుగుల మేరకు ఇసుకను తీసేయడంతో నదిలో చెట్లు మొలిచి పూర్తిగానది ఆనవాళ్లు కనబడకుండా ముళ్ళకంప చెట్లు పెరిగిపోయాయి. గత ఏడాది అమ్మపల్లి రిజర్వాయర్ నుంచి గేట్లు ఎత్తివేయడంతో పై భాగంలో ఉన్నటువంటి తమిళనాడు ప్రాంతంలో ఉన్న ఇసుక నీటి ఉధృతమైన ప్రవాహానికి కొట్టుకు వచ్చినగరిలో ప్రవహిస్తున్న కుశస్థలి నదికి చేరాయి. దీంతో ప్రభుత్వ పనులకు ఇసుక కావాలంటూ ఇసుక సురులే తోడేస్తుంటే, మరోబ్యాచ్ రాత్రి 10.30 నుంచి ఉదయం 4.30 వరకు ఇసుకను తోడేసి అధికారుల కళ్ళుగప్పిడంపింగ్‌చేసిపెట్టుకోవడం, మరుసటిరోజుతమిళనాడురాష్ట్రానికి తర లించి భారీఎత్తున తమ జేబులను నింపుకుంటున్నారు. తద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఖజానాకు కొన్ని కోట్లలో గండిపడుతున్నాయని విషయాన్నిపలుమార్లు రెవెన్యూఅధికారులకు, పోలీసు వారికి స్పెషల్ ఎన్ఫోర్స్మెంట్‌బ్యూరో వారికి ఆఖరికికోర్టులోకి కూడా వెళ్లి స్థానికంగా ఉన్నటువంటి ప్రజలుమొరపెట్టుకున్న చర్యలుమాత్రం శూన్యం. ఇసుకాసురులు ఇష్టానుసారంగా ఇసుకనుతోడేస్తున్నారు. స్థానికులుప్రభుత్వఅధికారులకు సమాచారం అందించినా ఏ ఒక్క ప్రభుత్వ అధికారులు కూడా కనీసం ఫిర్యాదును తీసుకోరు. రెవెన్యూవారితో, పోలీసుఅధికారులతో ఎందుకు కేసు నమోదు చేయ లేదని యువకులు ప్రశ్నిస్తే తమకు రాజకీయంగా ఒత్తిడి వుందని, కేసు నమోదు చేయలేకపోతున్నామని వాపోతున్నారు. ఇక్కడ ఉన్నటువంటి ఇసుకకు తమిళనాడులో భారీగానే డిమాండ్ ఉంది. ఒక్క యూనిట్ ట్రాక్టర్ ఇసుక దాదాపు పదివేల రూపాయిలు పలుకుతోంది. అందు వల్ల ఇసుకాసురులు నగరి నియోజకవర్గపరిధిలో జరుగుతున్న ప్రభుత్వ పనులకు ఇసుక తీసుకుంటామని అధికారుల్లా వారే సంతకం చేయించుకుని పత్రాలను తీసుకువచ్చి ఇసుకనుతరలిస్తున్నారు. ఒకవేళ పోలీసులు నేరుగా పోయి అడ్డుకున్న పోలీసులకే వార్నింగ్ ఇస్తూ ప్రాణాలతో ఉండరు, పోలీస్ జీపులను కూడా కాల్చివేస్తామని హెచ్చరికలు జారీ చేయడం గతనెలలో హల్చల్ అయిన విషయంవిదితమే.

**మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు**

## విజయవంతానికి ప్రత్యేక చర్యలు

**సామాన్యభక్తులకు సుదర్శనం: పర్యవేక్షణకు ప్రత్యేక సిబ్బంది!!**



శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

గతంలో కన్నా ఈ ఏడాది మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలను భిన్నంగా నిర్వహించుటకు చర్యలు తీసుకుంటున్నట్లు ఆలయ ఇఓ ఎస్‌వి నాగేశ్వరరావు మంగళవారం వివరించారు. ఆలయ పరిపాలనా భవనంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో అధికారులు మాట్లాడుతూ మహాశివరాత్రి బ్రహ్మోత్సవాలు విజయవంతం చేయటానికి ప్రత్యేక చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. ఈ ఏడాది సామాన్యభక్తులకు సుదర్శనం కోసం ప్రత్యేక ప్రణాళికలు రూపొందించినట్లు తెలిపారు. 20వేల చదరపు అడుగుల్లో క్యూలైన్లు ఏర్పాటు చేస్తున్నామని పది వేల మంది ఏక కాలంలో క్యూలైన్లలో ఉండేందుకు ప్రణాళిక రూపొందించామని వివరించారు. అలాగే మంచినీటి సరఫరాకు ఆలయంలోపల నాలుగు, బయట ఏడు ప్రాంతాల్లో ఏర్పాట్లు చేస్తున్నట్లు తెలిపారు. ఇక పార్కింగ్‌కు అత్యధిక ప్రాధాన్యత ఇచ్చామన్నారు. బస్సులు పార్కింగ్‌కు ఎపిసీడ్స్ కార్పొరేషన్, ఎంపిడిఓ ఆఫీస్, మార్కెటింగ్ కమిటి ఆవరణలో ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఏక కాలంలో 480 బస్సులు నిలిచే విధంగా ఏర్పాటు చేస్తున్నామన్నారు. కార్లను స్వర్ణముఖి నదిలో ఏర్పాటు చేసామన్నారు. ప్రోటోకాల్ అతిధులకు జ్ఞాన ప్రసూనాంబ సదన్ వద్ద అలాగే మోటార్ సైకిళ్ళకు పార్కింగ్ సదుపాయం కల్పించామన్నారు. ఇఓ నాగేశ్వరరావుతో పాటు ఇఇ నూకారత్నం, డెప్యూటీ ఇఓ ఏకాంబర్‌రావు, ఎన్ ఆర్ కృష్ణారెడ్డి, ఎసి మల్లికార్జున్ ప్రసాద్, సూపరింటెండెంట్ శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

## వేదాంతపురాన్ని ఆదర్శ గ్రామపంచాయతీగా తీర్చిదిద్దుతా

-చంద్రగిరి ఎమ్మెల్యే అభ్యర్థి మోహిత్‌రెడ్డి



తిరుపతిరూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: తిరుపతిరూరల్ వేదాంతపురం గ్రామ పంచాయతీని ఆదర్శంగా తీర్చిదిద్దుతానని చంద్రగిరి వైకాపా ఎమ్మెల్యే అభ్యర్థి చెవిరెడ్డి మోహిత్‌రెడ్డి అన్నారు. మంగళవారం వేదాంతపురంలో 'వై ఏపి నీడ్స్ జగన్' కార్యక్రమానికి విచ్చేసిన మోహిత్‌రెడ్డి వేదాంతపురం గ్రామ సర్పంచ్ చెఱకుల జనార్ధన్ యాదవ్ దంపతులు ఘన స్వాగతం పలికారు. ఇప్పటికే వేదాంతపురం గ్రామ పంచాయతీలో రూ.10 కోట్లతో అభివృద్ధి పనులు చేసినట్లు తెలిపారు. తనను చంద్రగిరి ఎమ్మెల్యేగా గెలిపిస్తే పంచాయతీని మరింత అభివృద్ధి చేస్తానని హామీ ఇచ్చారు.

## శ్రీకాళహస్తిలో బర్డ్‌ఫ్లూ లేదు:పశువైద్యాధికారి

శ్రీకాళహస్తి,రూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలంలోని ముచ్చివోలు, అరవకొత్తూరు,మంగళపురి గ్రామాల్లో పరుశువైద్యాధికారి విస్తృతంగా పర్యటించి బర్డ్‌ఫ్లూకు సంబంధించి చోటు చేసుకున్న వాతావరణ పరిస్థితిని క్షుణ్ణంగా పరిశీలించారు. ఇళ్ళ వద్ద పెంచుతున్న కోళ్ళను పౌల్ట్రీలను ఆకస్మికంగా తనిఖీ చేసారు.అలాగే పలు కోళ్లను వైద్యపరీక్షలు చేసారు. అయితే బర్డ్ ఫ్లూ లక్షణాలు ఏమి లేదని వైద్యాధికారి స్పష్టం చేసారు. అంతేకాక శ్రీకాళహస్తి పరిసరాల్లో మూడు టీంలను ఏర్పాటు చేసి పల్లె పల్లెలోనూ బర్డ్‌ఫ్లూ ను పరిశీలించారు. గ్రామాల్లో ప్రత్యేక పశువైద్యటీంలు పర్యవేక్షిస్తున్నారని వైద్యధికారి వివరించారు.శ్రీకాళహస్తిలోనూ పరిసరాల్లో బర్డ్‌ఫ్లూ లక్షణాలు ఎక్కడా కనబడలేదని వివరణ ఇచ్చారు.శ్రీకాళహస్తిలోనూ, జిల్లాలో కూడా ఎక్కడా బర్డ్‌ఫ్లూ లేదని స్పష్టం చేసారు.కాబట్టి కోడిమాంసం కాని కోడి గుడ్లు కాని తినటానికి ఎలాంటి అభ్యంతరం లేదని వివరించారు.

## ముచ్చివోలులో జగనన్న ఆరోగ్య సురక్ష

శ్రీకాళహస్తిరూరల్,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



శ్రీకాళహస్తి మండలం ముచ్చివోలు గ్రామంలో మంగళవారం మండల పార్టీ అధ్యక్షుడు వయ్యా లకృష్ణారెడ్డి సారధ్యంలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాలను నిర్వహించారు. రాష్ట్రంలో ప్రజలు ఆరోగ్య వంతులుగా ఉండాలని నిరుపేదలు సైతం కార్పొరేట్ ఆసుపత్రులకు వెళితే ఉచింతగా వైద్య సేవలందించుటకు తీసుకున్న నిర్మాణాత్మక పథకం ఆరోగ్య సురక్ష కార్యక్రమం అన్నారు.గతంలో ఏ ప్రభుత్వం కూడా రూ.25లక్షల వరకు ఆరోగ్యశ్రీలో అవకాశం కల్పించలేదన్నారు. అలాంటిది జగనన్న నిర్ణయం తీసుకోవటమే కాకుండా వాడ వాడల్లో సమావేశాలు ఏర్పాటు చేసి ఆరోగ్య సురక్ష కార్డులను అందించారన్నారు.ఈ కార్యక్రమంలో చెర్లొపల్లి సచివాలయ కన్వీనర్ మావిళ్ళ పల్లి వెంకటేష్ నాయుడు, వయ్యాల మనోహర్‌రెడ్డి, రామచంద్రారెడ్డి, గురునాధరెడ్డి,పనపాక వెంకటేశ్వరరావు, పసల కృష్ణయ్య వాలంటీర్లు,కార్యదర్శులు హాజరయ్యారు.

## సబ్‌జైలులో న్యాయవిజ్ఞాన సదస్సు

.తొట్టంబేడు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



జిల్లా జడ్జి ఆదేశాల మేరకు మంగళవారం కొత్తపేటలోని సబ్‌జైలులో సోషల్ జస్టిస్ మీద న్యాయవిజ్ఞాన సదస్సు ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా పలువురు న్యాయవాదులు పాల్గొని ఖైదీలకు చట్టాలపై అవగాహన కల్పించారు. ఈసందర్భంగా పలువురు న్యాయవాదులు మాట్లాడుతూ చట్టం అందరికీ సమానమే అని, అందరికీ సమన్యాయం జరిగేలా చట్టం చూస్తుందని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు గుమ్మళ్ళ రాజేశ్వరరావు, గరికపాటి రమేష్‌బాబు, శ్రీరాం, మరియు పారాలీగల్ వాలంటీర్లు, సాయిరాం, లీగల్ ఎయిడ్స్ సిబ్బంది మరియు సబ్‌జైలు అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్రం అభివృద్ధి కావాలంటే బిజెపిని గెలిపించండి

.తొట్టంబేడు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



రాష్ట్రం అభివృద్ధి కావాలంటే బిజెపి కమలం గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని పట్టణ బిజెపి అధ్యక్షులు గరికపాటి రమేష్‌బాబు పేర్కొన్నారు. సార్వత్రిక ఎన్నికల ప్రచారంలో భాగంగా మంగళవారం కనపర్తి రోడ్డు వద్ద ఎన్నికల ప్రచారాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా కరపత్రాలను పంపిణీచేస్తూ కోలా.ఆనంద్ కుమార్‌కు కమలం గుర్తుపై ఓటు వేసి ఒకసారి గెలిపించాలని కోరారు. కేంద్రంలో మరోసారి నరేంద్రమోడీ, ఏపిలో బిజెపి పార్టీకి అవకాశం ఇవ్వాలని రాష్ట్రంలో ప్రజలు కూడా డబుల్ ఇంజన్ సర్కారును కోరుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో బిజెపి పార్టీ పట్టణ అధ్యక్షుడు గరికపాటి రమేష్‌బాబు, తిరుపతి జిల్లా కార్యదర్శి కొండేటి గోపాల్, బిజెపి మాజీ రాష్ట్ర కార్యవర్గసభ్యులు జి.వి.అమర్నాధ్, పట్టణ ప్రధాన కార్యదర్శులు వాసుయాదవ్,పుణ్యండిల్లీకుమార్,సుబ్రమణ్యం,ఓబిసిపట్టణఅధ్యక్షులువెంకటేశ్వర్లు,గోపాల్‌తదితరులు పాల్గొన్నారు.

## ఐఐటి, ఐసర్‌ను జాతికి అంకితమివ్వడం అభినందనీయం

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



ఉమ్మడి చిత్తూరు జిల్లాలోని ఏర్పేడు మండలం సమీపంలోని శ్రీనివాసపురం గ్రామంలో ఐసర్ ఏర్పేడులోని ఐఐటి విశ్వవిద్యాలయాలను కేంద్రప్రభుత్వం 2015 మార్చి 28న అప్పటి కేంద్రమంత్రి స్మృతి ఇరానీ, వెంకయ్యనాయుడు, సృజనాచౌదరి, అప్పటి సిఎం నారాచంద్రబాబునాయుడు అప్పటి మంత్రులు బొజ్జల గోపాలకృష్ణారెడ్డి, గంటాశ్రీనివాసరావుల సహకారంతో 2015 మార్చి 28న శంకుస్థాపన మహోత్సవం జరుపుకుని నేడు జాతికి దేశ ప్రధాని నరేంద్రమోడీ జాతికి అంకితమివ్వడం ఎంతో సంతోషమని ఏర్పేడు తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు పొన్నారావు ఓ ప్రకటనలో తెలిపారు.

## విజయోత్సవసభలా సాగిన రిషితారెడ్డి ప్రచార కార్యక్రమం

.శ్రీకాళహస్తిరూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



సార్వత్రిక ఎన్నికల ప్రచారంలోభాగంగా మంగళవారం శ్రీకాళహస్తి మండలంలోని వేలవేడు, మాధమాల, మన్నవరం గ్రామంలో ఇంటింటికి బొజ్జల కార్యక్రమంలో భాగంగా శ్రీకాళహస్తి నియోజకవర్గం తెదేపా ఇన్‌ఛార్జి సతీమణి బొజ్జలరిషితారెడ్డి ఇంటింటా ప్రచారం చేశారు. వచ్చే ఎన్నికల్లో తెలుగుదేశంపార్టీని ఆదరించాలని, బొజ్జలసుధీర్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలని ప్రతి ఇంటికి వెళ్ళి అభ్యర్థించారు. బొజ్జలసుధీర్‌రెడ్డి కుటుంబసభ్యులు ఇంటింటి ప్రచారానికి వేలవేడు, మాధమాల, మన్నవరం గ్రామ ప్రజల నుంచి విశేషస్పందన లభించింది. కార్యక్రమంలో మండల అధ్యక్షుడు కామేష్‌యాదవ్, క్లస్టర్ ఇన్‌ఛార్జి చెంచయ్యనాయుడు, జడ్పీటిసిలు సుబ్బారెడ్డి, తిరుమలయ్య, అర్చనాదేవి, నాయకులు సుబ్రమణ్యంనాయుడు, రాంబాబునాయుడు, ఈశ్వర్‌రెడ్డి, పాపిరెడ్డి, రవీంద్రారెడ్డి, బత్తిరెడ్డి, లక్ష్మయ్య, జయరామయ్య, చెంచుమోహన్, పెంచలనాయుడు, సుబ్బరామిరెడ్డి, మహేష్, చెంచుకృష్ణయాదవ్, వెంకటాద్రి తదితరులు పాల్గొన్నారు.

## రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

శ్రీకాళహస్తి, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త



రెడ్డి వెల్ఫేర్ అసోసియేషన్ నూతన కమిటీని మంగళవారం ఎన్నుకున్నారు. గౌరవాధ్యక్షులుగా మాజీ ఎంఎల్‌ఏ తాటిపర్తి చెంచురెడ్డి, వయ్యాలకృష్ణారెడ్డి, అధ్యక్షులుగా భాగ్యలక్ష్మి, చెంచులక్ష్మి, ప్రధాన కార్యదర్శిగా సునీల్ కుమార్‌రెడ్డి, కోశాధికారిగా మునిరెడ్డి, అసోసియేట్ అధ్యక్షుడుగా మహేంద్రనాధ్‌రెడ్డి, ఉపాధ్యక్షులుగా గోపాల్‌రెడ్డి, కార్యదర్శిగా గిరిధర్‌రెడ్డి, సంయుక్త కార్యదర్శిగా శ్రీనివాసరెడ్డిలు ఎన్నికయ్యారు. అలాగే సభ్యులుగా సుబ్రమణ్యంరెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, ప్రసాద్‌రెడ్డి, మురళీరెడ్డి భాస్కర్‌రెడ్డిలు ఎన్నికయ్యారు. ఈకమిటీని ఎన్నుకున్నందుకు ప్రతి ఒక్కరికి ధన్యవాదాలు తెలిపారు

## హజరతయ్యకు డాక్టరేట్ ప్రదానం



తిరుపతి క్రీడ, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

శ్రీ వెంకటేశ్వర విశ్వ విద్యాలయం తెలుగు అధ్యయన శాఖలో రారా కల్పనిక సాహిత్యం పరిశీలన అనే అంశంపై పరిశోధనా గ్రంథం పిహెచ్‌డి, డిగ్రీ ప్రధానం చేసింది. ఈ సిద్ధాంత గ్రంథానికి పర్యవేక్షకులుగా ఆచార్యపేట శ్రీనివాసులు రెడ్డి వ్యవహరించారు. ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అధ్యాపకుడిగా పనిచేస్తున్న హజరతయ్య అనేక పరిశోధన వ్యాసాలను ప్రచురించారు. జాతీయ, అంతర్జాతీయ సదస్సుల్లో పరిశోధనా పత్రాలను సమర్పించారు.

## దొంగ ఓట్ల నమోదుపై ప్రశ్నిస్తే కేసులా: షణ్ముగరెడ్డి



పుత్తూరు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త : పుత్తూరు మునిసిపాలిటీలో అధికార యంత్రాంగం దొంగ ఓట్లు నమోదు చేస్తున్నారని దానిని గుర్తించి ప్రశ్నిస్తే తమపై కేసులు పెట్టి వేధిస్తున్నారని తెలుగుదేశం పార్టీ చిత్తూరు జిల్లా బిసి సెల్ అధ్యక్షుడు సిహెచ్.షణ్ముగరెడ్డి తెలిపారు. మంగళవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ నిబంధనల మేరకు ఎన్నికల సిబ్బంది ప్రతి ఇంటికి వెళ్లి ఓటరు వున్నారా లేదా అని పరిశీలించాలన్నారు. ఓటరు మరణించినట్టయితే మరణ ధృవీకరణ పత్రం లేదా కుటుంబ సభ్యుల స్వీయ ధృవీకరణ పత్రం తీసుకుని ఓటరు జాబితా నుంచి ఆ పేరు తొలగించాలని తెలిపారు. అలాగే గ్రామాల నుంచి శాశ్వతంగా వెళ్లిపోయి మరొక చోట స్థిరపడిన వారి ఓట్లను కూడా జాబితా నుంచి తీసేయాలన్నారు. కాని క్షేత్ర స్థాయిలో కొంత మంది బిఎల్ఓలు ఎటువంటి పరిశీలన చేయకుండా వైసిపికి చెందిన వాలంటీర్లు, గృహ సారథుల సాయంతో అధికార పార్టీకి తొత్తులుగా మారి దొంగ ఓట్లను నమోదు చేస్తున్నారని ఆరోపించారు. సత్యవేడు నియోజకవర్గం పరిధిలోని నారాయణవనం మండలంలోని ఎరికంబట్టు, తిరువట్యం గ్రామాల్లో స్థిర నివాసం వున్న 8 మంది ఓటర్ల పేర్లను పుత్తూరు మునిసిపాలిటీ పరిధిలోని చౌటూరు గ్రామంలోని 41వ నెంబరు బూత్ పరిధిలో ఓటు హక్కు కల్పించారని తెలిపారు. ఈ పేర్లే కాకుండా సంబంధిత బిఎల్ఓ తేజస్విని ఇదే బూత్ పరిధిలో మూడు దశాబ్దాల క్రితం గ్రామం విడిచి వేరొక చోటకు శాశ్వతంగా వెళ్లిపోయిన వారి పేర్లను, చనిపోయిన వారి పేర్లను మొత్తం 19 ఓట్లను తొలగించకుండా కొనసాగించారని తెలిపారు. దీనిపై తాను, సంబంధిత బూత్ ఏజెంట్ ఏలుమలైరెడ్డి దొంగ ఓట్లను తొలగించమని కోరగా ఓట్లను తొలగించలేదు సరికదా తిరిగి తమపై అక్రమ కేసు పెట్టారని ఆవేదన వ్యక్తం చేశారు. సమావేశంలో టిడిపి రాష్ట్ర ఎన్నికల సాధికారి సభ్యుడు అయ్యప్పరెడ్డి, నేసనూరు బూత్ ఇన్‌ఛార్జ్ నాగరాజు, నాయకులు కుమార్, ఏలుమలై, చౌటూరు నాగరాజు, వెంకటేష్ యాదవ్, చిదంబరం పాల్గొన్నారు.

## శేషసాయి విద్యార్థుల ప్రతిభ



పుత్తూరు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త విశ్వం ఎడుటెక్ స్కూల్ ల్యాబ్ నిర్వహించిన అబాకస్ పోటీ పరీక్షల్లో శేషసాయి స్కూలులో ఒకటవ తరగతి చదువుతున్న బి.చోహాన్ స్టార్ జూనియర్స్‌లో మొదటి బహుమతి సాధించి జిల్లా స్థాయి నుంచి రాష్ట్ర స్థాయికి చేరుకున్నాడని మంగళవారం ఒక ప్రకటనలో ప్రధానోపాధ్యాయుడు బి.ప్రభాకర్‌బాబు తెలిపారు. అలాగే వేదిక్ మ్యాథ్స్‌లో 7వ తరగతి విద్యార్థి జి.లహరి, 9వ తరగతి విద్యార్థి పి.వైష్ణవిలు తృతీయ బహుమతి సాధించారన్నారు. కన్సాల్డేషన్ సీనియర్ లెవల్‌కు 5వ తరగతి విద్యార్థి పి.శరవణకుమార్ ఎంపికయ్యారన్నారు. మంచి ఫలితాలు సాధించిన విద్యార్థులను పాఠశాల డైరక్టర్లు డాక్టర్ కె.రమేష్, ఎస్.వి.సుబ్బయ్య, డి.జయప్రకాష్ (చిట్టి), ఎం.శారదానరసింహన్, కె.ఎస్.మనోజ్‌లు అభినందించారు.

## అగ్రికల్చర్ వర్శిటీ కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలు పరిష్కరించండి

– బడి సుధా యాదవ్



తిరుపతిరూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: ఆచార్య ఎన్జీ రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయంలో పనిచేస్తున్న కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగుల న్యాయమైన సమస్యలను పరిష్కరించాలని రాష్ట్ర ఓబిసి ఫోరం కన్వీనర్ బడి సుధాయాదవ్ డిమాండ్ చేసారు. కాంట్రాక్టు ఉద్యోగులకు మద్దతు తెలిపి, వంటవార్పులో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో సుధాయాదవ్ మాట్లాడుతూ సి.యం. ఆత్మీయుడుగా పేరు చెప్పుకునే ఎమ్మెల్యే చెవిరెడ్డి, కాంట్రాక్టు ఉద్యోగుల సమస్యలను ఎందుకు పరిష్కరించడం లేదని ప్రశ్నించారు. కాంట్రాక్టు ఉద్యోగుల న్యాయమైన సమస్యలు పరిష్కారమై వరకు ధర్నా కార్యక్రమానికి మౌళిక సదుపాయాలు కల్పిస్తానని హామీ ఇచ్చారు.

## ఈసారి బిజెపిని గెలిపించండి

ఏర్పేడు,ఫిబ్రవరి 20,ప్రభాతవార్త



ఈసారి వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో బిజెపి పార్టీ కమలం గుర్తుపై ఓటేసి కోలా ఆనంద్ కుమార్‌ను గెలిపించాలని మండల ఉపాధ్యక్షుడు పూడి బాలాజి యాదవ్ కోరారు. మంగళవారం మండల కేంద్రమైన ఏర్పేడు బిసి కాలనీలో ఎన్నికల ప్రచారం నిర్వహించారు. ఈసందర్భంగా బిజెపి కార్యకర్తలు మాట్లాడుతూ దేశ ప్రధాని నరేంద్రమోడీ ప్రవేశపెట్టిన పలు పథకాలను గురించిన విషయాలను కర పత్రాలను ఇంటింటా తిరిగి ప్రచారం నిర్వహించారు. ఈకార్యక్రమంలో నెల్లూరు కిసాన్ మోర్చా ఇన్‌ఛార్జి కూపా ప్రసాద కుమార్, బాలగురుయాదవ్, వెంకటసుబ్బయ్య, మునస్వామిరెడ్డి, దామోదర్, భరత్‌రెడ్డి, బిజెపి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## స్టూడెంట్ భవిష్యత్‌కు ఐజర్ ఇనిస్టూట్ టార్చి లైట్ వంటిది

ఏర్పేడు,ఫిబ్రవరి20, ప్రభాతవార్త;



విద్యార్థుల భవిష్యత్‌కి ఐజర్ ఇనిస్టూట్ టార్చి లైట్ వంటిదని తిరుపతి జిల్లా కలెక్టర్ లక్ష్మిషా పేర్కొనారు. మంగళవారం దేశ ప్రధాని నరేంద్ర మోడీ వర్చువల్ విధానం ద్వారా మంగళవారం జాతికి అంకితం ఇవ్వడం అనే కార్యక్రమానికి ఆయన హాజరైనారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ విద్యా సంస్థ విద్యార్థుల భవిష్యత్‌కు టార్చి లైట్ వంటిదని ఆయన పేర్కొన్నారు. ఈ ఇనిస్టూట్ ప్రముఖ పుణ్య క్షేత్రాలైన శివకేశవుల పాదాల చెంత వెలసిన ఈ విద్యా సంస్థల్లో చదువుకునే విద్యార్థులు ఎంతో అదృష్ట వంతులని ఆయన పేర్కొన్నారు.పలువురు బోదకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## స్ట్రీట్ వెండర్స్‌కు ఉచితంగా గొడుగులు పంపిణీ

తిరుపతి హెల్త్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త

వేసవి నేపథ్యంలో ఎండతో తీవ్ర ఇబ్బందులు పడుతున్న స్ట్రీట్ వెండర్స్‌కు ప్రత్యేక రాయలసీమ సాధన సమితి వ్యవస్థాపక అధ్యక్షులు కూరపాటి సురేష్ ఆధ్వర్యంలో మంగళవారం ఉచితంగా గొడుగులు పంపిణీ చేశారు. తిరుపతి నగరంలో పుట్టపాతులపై బ్రతుకు తెరువు కోసం చెప్పులు కుట్టుకుంటున్న పేదలు, పూలు అమ్మే మహిళలకు సుమారు 30 మందికి ఉచితంగా గొడుగులు అందజేసి చేయూతనిచ్చారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక రాయలసీమ సాధన సమితి ప్రతినిధులు నాగరాజు రెడ్డి, అబ్దుల్ రఫీ, సురేష్, సుదర్శన్ పాల్గొన్నారు.

## రాజకీయ స్వప్రయోజనాల కోసమే ఈవోపై విమర్శలు

వైసిపి నాయకులు



తిరుపతి హెల్త్, ఫిబ్రవరి 20, ప్రభాతవార్త ఢిల్లీ ఏపి భవన్‌లో తిరుమల తిరుపతి దేవస్థానం గురించి ఈవో గురించి ఆరోపణలు చేసిన భానుప్రకాష్ రెడ్డి పైన తిరుపతి వైఎస్ఆర్సి నాయకులు మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వైసిపి నాయకులు పనుపులేటి సురేష్, వాసు యాదవ్, బత్తల అరుణ్ యాదవ్‌లు మాట్లాడుతూ భానుప్రకాష్ రెడ్డి తన రాజకీయ స్వప్రయోజనాల కోసమే నిత్యం తిరుమల క్షేత్రాన్ని వాడుకుంటాడని పనిగట్టుకుని టిటిడి ఈవో పై అసత్యపు విమర్శలు చేయడం ఆయన దిగజారుడు రాజకీయానికి నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో 32 వ డివిజన్ నాయకులు ఆనంద్, 14 డివిజన్ అధ్యక్షుడు అనిల్ రెడ్డి, 12 డివిజన్ నాయకులు కిరణ్ రాయల్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలు మరోసారి మోసపోరు

తెలుగుదేశం నేతలు

తిరుపతి హెల్త్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త

వైసిపి పాలక ప్రజా ప్రతినిధులను స్థానచలనం చేసి మరో ప్రాంతంలో ఎమ్మెల్యే లేక ఎంపి అభ్యర్థులుగా ఓటర్ల మధ్యకు తీసుకెళ్లినంత మాత్రాన జగన్ మరోసారి సిఎం అవుతాడని కలలు కనడం మానుకోవాలని, రాష్ట్ర ప్రజలు వైకాపాకు బుద్ధి చెప్పడానికి 2024 ఎలక్షన్ కోసం ఎదురుచూస్తున్నారని, తెలుగు దేశం పార్టీ నేతలు దంపురి భాస్కర్, ఆనంద్ యాదవ్‌లు విమర్శించారు. తిరుపతి ప్రెస్ క్లబ్‌లో మంగళవారం మీడియా ముందు ఆర్‌సి మునికృష్ణ, రుద్రకోటి సదాశివం, రామ్మూర్తి తదితరులతో కలిసి వీరు మాట్లాడుతూనేటిఫ్యాన్‌పార్టీదోహిడీపాలనచూశాక మరోసారి ఓటర్లు మోసపోరని తీవ్రంగా హెచ్చరించారు.

## టిడిపి గూటికి చేరిన బాబు



తొట్టంబేడు, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త మండలంలోని ఇలగనూరు పంచాయతీ నుంచి టిడిపిలో చేరిన వైసిపి నాయకుడు పాచిబాబు సొంతగూడు తెలుగుదేశంపార్టీలోకి చేరుకున్నారు. మంగళవారం నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొజ్జలసుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో తెలుగు దేశంపార్టీ కండువా కప్పి ఆహ్వానించారు. కాగా ఊరందూరు గ్రామంలో ఇటీవల పార్టీలో చేరిన జడ్పీటసిలకు బొజ్జలసుధీర్‌రెడ్డి, బొజ్జలబృందమ్మ, బొజ్జలరిషితారెడ్డిలు తేనీటి విందును ఇచ్చారు. మాజీ జడ్పీటిసి మునిరత్నం, జడ్పీటిసి వెంకటసుబ్బయ్య,మాజీసర్పంచ్‌మునిరత్నం, పాలసరఫరా మాజీ అధ్యక్షుడు మునిరాజనాయుడు పాల్గొన్నారు.

# తిరుపతి డివిజన్

## బర్డ్‌ఫ్లూ వ్యాధిపై రైతులకు అవగాహన

వడమాలపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

బర్డ్‌ఫ్లూ వ్యాధిపై కోళ్ళ ఫారాల యజమానులు అవగాహన కలిగి ఉండాలని తిరుపతి ఉపసంచాలకులు డా.ఉమామహేశ్వరి తెలిపారు. నెల్లూరుజిల్లాలో అక్కడక్కడ కనిపించిన బర్డ్‌ఫ్లూ వ్యాధి గురించి అవగాహన కార్యక్రమం టీసీ అగ్రహారంలో మంగళవారం నిర్వహించారు. వారు మాట్లాడుతూ వ్యాధి లక్షణాలు వివరిస్తూ, ఈ ప్రాంతాల్లోని కోళ్ళఫాంలకు అలాంటి సమస్యలేదని,అలాంటి లక్షణాలు కనబడితే ఎదుర్కొవడానికి పశు సంవర్ధకశాఖ సిద్ధంగా ఉందని తెలిపారు. మండల పశు వైద్యాధికారులు ఎం.మురళీధర్‌రెడ్డి, చంద్రకళ, సుజాత, సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రమాదంలో గాయపడ్డ విలేకరికి మంత్రి పరామర్శ



పుత్తూరురూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త: పుత్తూరులో ఇటీవల జరిగిన ఓ రోడ్డు ప్రమాదంలో ఓ దినపత్రిక విలేకరి బాలాజీ స్వామిని మంగళవారం మంత్రి రోజా పరామర్శించారు. పట్టణంలో విపరీతంగా పెరిగిన ట్రాఫిక్,వాహనదారుల దూకుడు వల్ల తరచూ ప్రమాదాలు జరుగుతున్నాయని, వాటిని అరికట్టడానికి తగిన చర్యలు తీసుకోవాలని స్థానికులు మంత్రి దృష్టికి తీసుకువచ్చారు.

## గజ వాహనంపై షణ్ముఖ స్వామి

పుత్తూరురూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

స్థానిక శ్రీవల్లిదేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వర స్వామి వార్షిక బ్రహ్మో త్సవాల సందర్భంగా స్వామి, అమ్మవార్లు గజవాహనంపై ఊరేగుతూ భక్తులకు దర్శనభాగ్యం కల్పించారు. ఉదయం మూల ఉత్స వవిగ్రహాలకు ప్రత్యేక అభిషే కాలు,పంచామృతాభిషేకాలు,అలంకరణచేశారు. రాత్రి వైభవంగా మంగళవాయి ద్యాల నడుమ పురవీధుల్లో గజ వాహనంపై ఊరేగించారు.

## వలంటీర్ల సేవలకు సత్కారం

పుత్తూరురూరల్, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

మండలంలో ఉత్తమ సేవలందించిన సుమారు 133మంది వలంటీర్ల సేవ లను అధికారులు ప్రశంసించారు. వారి సేవలకు గానుఎంపీపీ మునివేలు ఆధ్వ ర్యంలో సత్కరించి ప్రశంసాపత్రాలు అందించారు.126 మంది వలంటీర్లు సైతంసేవామిత్రపురస్కారాలుఅందుకున్నారు.కో-ఆ ప్షన్ మెంబరు రామబత్తయ్య, ఏవోవాణి, సీనియర్ అసిస్టెంట్, పంచాయతీ కార్యదర్శులు, వలంటీర్లు పాల్గొన్నారు.

## 23న తుంబూరుకు నారా భువనేశ్వరి రాక

నారాయణవనం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

తెలుగుదేశంఅధ్యక్షులు నారాచంద్రబాబునాయుడు సతీమణి నారా భువనేశ్వరి ఈనెల 23న మండల పరిధిలోని తుంబూరుకు వస్తారని ఆ పార్టీ నేతలు తెలిపారు.నారాచంద్రబాబునాయుడుఅక్రమఅరెస్టును తట్టుకోలేక గుండెపోటుతో కుమ్మరి మునివేలు(28) మృతి చెందిన విషయం విదితమే. ఆ కుటుంబాన్ని పరామర్శించడానికి భువనేశ్వరి వస్తున్నారు. అదే రోజు సత్యవేడు ఎమ్మెల్యే కోనేటి ఆదిమూలంను కూడా కలవనున్నట్టు సమాచారం.

## అందుబాటులో వుండి సేవలు అందించండి

– జడ్పీటీసీ సుమన్‌కుమార్

నారాయణవనం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :



సచివాలయం సిబ్బంది అందుబాటు వుండి ప్రజలకు సేవలను అందించాలని జడ్పీఫైనాన్స్ కమిటీ మెంబర్, జడ్పీటీసీ కోనేటి సుమన్‌కుమార్ తెలిపారు.భీమునిచెరువు సచివాలయం కేంద్రాన్ని మంగళవారం సాయంత్రం ఆకస్మాత్తుగా తనిఖీ చేశారు.విఆర్ఓ ఓంకార్, భీమునిచెరువు, కశింమిట్టకార్యదర్శులుకిషోర్‌కుమార్‌రాజు, బాలాజీనా యుడు, సోషల్ వెల్‌ఫేర్ అసిస్టెంట్ మల్లీశ్వరి, సిబ్బంది పాల్గొన్నారు.

## కీళగరంలో ఎయిడ్స్‌వ్యాధి వ్యాప్తిపై అవగాహన కార్యక్రమం

నారాయణవనం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :

కీళగరం గ్రామంలో మంగళవారం ఎపి కంట్రోల్ సొసైటీ వారి ఆదేశాల మేరకు ఎయిడ్స్‌వ్యాధి వ్యాప్తిపై అవగాహన కళాజాతను నిర్వహించారు. ఈ కార్యక్రమాన్ని తిరుపతి జిల్లా అడిషనల్ డిఎంఅండ్‌హెచ్ఓ అరుణ సులోచన సూచనల మేరకు మన సంస్కృతి కళా సంస్థ ప్రధాన కార్యదర్శి రెడ్డప్ప, నగరి స్టెప్స్ ప్రవెన్షన్ యూనిట్‌ప్రాజెక్టు మేనేజర్ ఆర్ముగంలు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో డాక్టర్ దర్శిత్‌రాజ్, డాక్టర్ రాఘసుధ, సిహెచ్ఓ శ్రీనివాసులు, ఎఎన్ఎం దేవేందర్, స్టెప్స్ సిబ్బంది సాము, నరేష్, అరుల్, ప్రియా, చిన్నబ్బ, సిసి నాగేంద్రరావు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## కేజీబీవీ విద్యార్థులు అగ్రస్థానంలో నిలవాలి

కేవీబీ పురం, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

మార్చి 18 నుంచి 10వ తరగతి పరీక్షలు మార్చి 1 తేదీ వరకు ఇంటర్ పరీక్షలు ప్రభుత్వం నిర్వహిస్తున్న నేపథ్యంలో కస్తూరిబా గాంధీ పాఠశాల విద్యార్థినులు ప్రత్యేక దృష్టి పెట్టి పరీక్షల్లో తమ సత్తా చాటాలని కేవీబీ పురం ఎంపీపీ రాయదుర్గం మునిలక్ష్మి నందకుమార్, మండల కన్వీనర్(రాష్ట్ర హిస్టరీ అకాడమిక్ డైరెక్టర్) కృష్ణయ్య,ఎంఈవోలులక్ష్మిపతి, రవికుమార్, కేజీబీవీఎస్‌వో సుకన్యలు తెలిపారు. కస్తూరిబాగాంధీ పాఠశాలలో సరస్వతి పూజను ఎస్‌వో సుకన్య ఘనంగాఏర్పాటు చేశారు. ఈ సందర్భంగానేతలను అధికారులు ఎస్‌వో సుకన్య కేజీబీవీ సిబ్బంది ఘనంగా సత్కరించారు. అధ్యాపకులు పావని, ప్రేమ, శ్రావణి, మాధవి,ఉపాధ్యాయులు శుభ్రతనమ్మ, రిజ్వానబేగం, మమత, చంద్రలేఖ, ప్రమీల, శశికళ, సతీసావిత్రి, కేజీబీవీ సిబ్బంది పాల్గొన్నారు.

## తెలుగుదేశంతోనే అభివృద్ధి : గాలి భానుప్రకాష్

నింద్ర,ఫిబ్రవరి 20 ప్రభాతవార్త :



తెలుగుదేశం ప్రభుత్వంతోనే రాష్ట్రాభివృద్ధి చెందుతుందని నగరి టిడిపి ఇన్‌చార్జీ గాలిభానుప్రకాష్ తెలిపారు.మంగళవారంఆరూరు పంచాయితీలో టిడిపి ఆధ్వర్యంలో రాకదిలిరా కార్యక్రమం నిర్వహించారు.ఈసందర్భంగా ఆయన మాట్లా డుతూ రాష్ట్రంలో తెలుగుదేశం ప్రభుత్వం అధికారంలో వస్తేనే పేద,బడుగు బహీనవర్గాలకు సరైనన్యాయం జరుగుతుందని తెలిపారు.తెలుగుదేశం ప్రభు త్వం వచ్చిన తరువాత ఆరుగ్యారింటీపథకాలను నారా చంద్రబాబునా యుడు ఆధ్వర్యంలో అమలుచేస్తుంద న్నారు.ఈకార్యక్రమంలోమండల టిడిపి అధ్యక్షులు పేరంవెంకటేశ్వరరావు, నాయకులురఘుయాదవ్, బాబుయాదవ్, రవినాయుడు, చిట్టిబాబు,పరదేశి,కిష్టయ్య,విజయకుమార్,రాము,గాలిరమేష్‌నాయుడు తదితరులు పాల్గొన్నారు.

## విలేకరులపై దాడులు కిరాతకం

వడమాలపేట, ఫిబ్రవరి 20 ప్రభాతవార్త:

విలేకరులపై దాడులు కిరాతచర్య అని చిత్తూరు పార్లమెంట్ టీడీపీ అధికార ప్రతినిధి ధనంజయులు నాయుడు పేర్కొన్నారు. మంగళవారం వడమాలపేట టీడీపీ కార్యాలయంలో విలేకరులతో ఆయన మాట్లాడుతూ రాప్తాడు నియోజకవర్గంలో ఓ ఫోటోగ్రాఫర్‌పై దాడికి పాల్పడడం అరాచకమన్నారు. ముఖ్యమంత్రి సమక్షంలో జరిగిన బహిరంగ సభలో జరిగి దాష్టికంపై అత్యున్నత న్యాయస్థానం సుమోటోగా స్వీకరించి దోషులను శిక్షించేలా చర్యలు చేపట్టాలని డిమాండ్ చేశారు.

## ఆర్‌ఎస్ఎస్ ప్రచారక్ ఆదిత్యకు ఆత్మీయస్వాగతం

తిరుపతి,ఫిబ్రవరి 20ప్రభాతవార్త:



తిరుపతి పర్యటనకోసం మంగళవారం మధ్యాహ్నం ఇక్కడకువిచ్చేసినరాష్ట్రఆర్ఎస్ఎస్‌ప్రచారక్ ఆదిత్యకు బిజెపి జిల్లా నాయకులు అపూర్వస్వా గతం పలికారు. కళాపోషకుడు,కస్తూర్బా గాంధీఛారి టబుల్ ట్రస్ట్ అధ్యక్షుడు డాక్టర్ పిసి రాయలు, బిజెపి నాయకులుభానుప్రకాష్‌రెడ్డి, గుండాలగోపీనాథరెడ్డి, సుబ్రమ ణ్యంయాదవ్, ప్రభాకర్‌నాయుడు, వేణుగోపాల్‌రెడ్డి, మధుసూదన్, తొండమనాటి సుబ్రమ ణ్యంరెడ్డి, డాక్టర్‌శ్రీహరిరావు,శ్రీదేవి, వైఎస్ బాబు పుష్పగుచ్ఛంతో స్వాగతం పలికారు. దుశ్శాలువతో సన్మానించారు.

## పెరటి కోళ్ల పెంపకం పరిశీలన

ఏర్పేడు, ఫిబ్రవరి20,ప్రభాతవార్త:



మండలంలోని మేర్లపాక, బాలకృష్ణాపురం గ్రామాల్లో మహిళలు చేపడుతున్న పెరటి కోళ్ళ పెంపకాన్ని పశువైద్యాధికారిణి శిల్పారెడ్డి మంగళవారం తమ సిబ్బందితో వెళ్లి పరిశీలించారు. కోళ్లు ఆరోగ్యంగా ఉన్నట్లు ఆమె తెలిపారు. మండలంలో ఎక్కడా బర్డ్‌ఫ్లూ వ్యాధి లేదని మహిళా రైతులకు తెలియజేశారు. కోడి గుడ్లు, చికెన్ నిరభ్యంతరంగా తినవచ్చని ఆమె తెలిపారు. కోళ్లకు ఏదైనా అనారోగ్యం అని తెలిస్తే వెంటనే సమాచారం అంద జేస్తే ఆర్ఆర్‌టి మూడు టీములను ఏర్పాటు చేయడం జరిగిందని తెలిపారు.

